# మినీ కథలు

## సేవ

దేవస్థానం లోపలికి వెళ్ళడానికి 'క్యూ' పెద్దగానే వుంది. స్పెషల్ ఎంట్రన్స్‌కి టిక్కెట్టు కొన్నా సాధారణ దర్శనం క్యూ అంత పొడుగే వుందది. క్యూలో నిల బడిన అరగంటలో అరవయ్యోసారి పడిపోయిన 'మనీ వాల్యూ' గురించి బాధపడింది చాముండేశ్వరి. అంత సేపు నిలబడి, నడిచి స్వామివారి దర్శనం చేసుకోవ డానికి తన ఆరోగ్యం సహకరించదనే టిక్కెట్టు కొను క్కుంది అసలు తను. కాని, కొనకపోయినా వచ్చే కష్ట మేమీ వుండేది కాదనిపిస్తోందిప్పుడు. అనవసరంగా పాతిక రూపాయిలు తగలేసినందుకు భర్త గోవిందరావుని పదో సారి విసుక్కుంది తానే ఆ సలెషన్ ఇచ్చానని మరచి.

మరో అరగంటకి ఆపసోపాలు పడుతూ స్వామివారి దివ్యరూపాన్ని తనివితీరా చూసే నెపంతో గర్భగుడి ఎదురుగా నిల్చుందామె. ఆ కోరికని తీరనివ్వలేదు వెనక వున్న జనం, పూజార్లు కూడా.. క్షణంపాటు స్వామి దర్శనం చేసుకుని, "పెద్దాడి వ్యాపారం ఇలాగే మూడు పూవులూ ఆరు కాయలుగా విస్తరిస్తూ, కలకాలం నీ దయ ఇదే విధంగా మామీద ప్రసరిస్తూ వుండేలా చూడు స్వామీ" అని వేడుకొని, చిన్నాడి ఫారిన్ ట్రిప్ జయప్రదమై జాగ్రత్తగా ఆరోగ్యంగా తిరిగొస్తే తాని స్తానని మొక్కుకున్న సువర్ణ హారం, వెండి మువ్వలూ కళ్ళకద్దు కొని హుండీలో వేసింది. తృప్తిగా బయటికొచ్చారు భార్యాభర్తలు.

బయట అరుగుమీద కూర్చుని కొబ్బరికాయ పగల గొట్టాడు గోవిందరావు, ముక్కలుగా.. తెల్లగా నోరూ రించేలా వుందది. క్షణంలో చుట్టూ మూగారు అర డజను మంది పిల్లలు. మూడేళ్ళ నుండి పదేళ్ళ వరకూ వుంటుంది వాళ్ళ వయసు.

వారి కళ్ళల్లో ఆకలి, కోరిక.. చిక్కిన వారి శరీరాల్లో ఆ అల్పాహారం కోసం ప్రాకులాట.

చకచకా ఆ చిన్న చిన్న ముక్కలు వారికి పంచి పెట్టేశాడు గోవిందరావు.

తర్వాత సంచీలో నుంచి మరో సగం కొబ్బరి తీయ బోతుండగా ఇక వుండబట్టలేక ఆపేసింది చాముండేశ్వరి.

గోవిందరావు ఏదో మాట్లాడబోతే మధ్యలోనే ఆపే సిందామె..

"చాల్లెండి. మీరేమనబోతున్నారో నాకు తెలుసు. మానవ సేవే మాధవ సేవ" అంటారంతేగా? అయితే మన ఈ స్థితికి మాధవుడు కారణంగాని వీళ్ళు కాదుగా? మీరూరుకోండి..

ఆ సమాధానానికి గోవిందరావు కేవలం నిస్తు పోయాడు.

గర్భగుడిలోని గోవిందుడి సువర్ణ వదనం మాత్రం కుంకుమ వర్ణం దాల్చింది.. సిగ్గుపడు తున్నాడా, కోపగించుకుంటున్నాడా?

— రమణీకృష్ణ

## ఫార్ములా రహస్యం

ప్రపంచపు దేశాలన్నీ ముక్కున వేలేసుకున్నాయి! అగ్ర రాజ్యాలు కలవరపడ్డాయి! శత్రు దేశాలు ఆందోళన చెందాయి!!






ఈ అల్లకల్లోలానికి ఏకైక కారణం- భారతదేశపు వ్యవసాయ రంగంలో ఒక్కసారిగా వచ్చిన అత్యద్భుతమైన మార్పు! గత రెండేళ్ళలో పంటలు నమ్మశక్యం కానంతగా విరగబడి పండేయి. వంద బస్తాలు పండే చోట వేల వేల బస్తాల పంట! అవసరాలకి సరిపోగా మిగిలిన పంటతో ఎగుమతులు, తద్వారా విదేశీ మారకం, దానితో పారిశ్రామికాభివృద్ధి- ఇలా భారతదేశం అతి త్వరగా దినదినాభివృద్ధి చెందుతూ అగ్ర రాజ్యాల సరసన త్వరలో చేరబోతోంది.

ఈ లెక్కన ప్రపంచపు దేశాలన్నిటినీ అధిగమించడానికి భారతదేశానికి ఎంతో కాలం పట్టదు. తమ అగ్రత్వానికి ముప్పు వాటిల్లుతుందేమోనని అగ్ర రాజ్యాలకి దడ పట్టుకుంది. అగ్ర దేశాలూ, భారతదేశపు శత్రు దేశాలూ రహస్యంగా సమావేశమై భారతదేశపు అభివృద్ధి వెనుకనున్న కీలకమేదో తెలుసుకోవాలను కున్నాయి. నెరికల్లాంటి, చాకుల్లాంటి గూఢచారులను రంగంలోకి దింపాయి.

రెండు నెలల తర్వాత గూఢచారి విభాగం చీఫ్ నించి వారికి రిపోర్టు అందింది. సుధాంశురాయ్ అనబడే భారతదేశపు సైంటిస్ట్ కనుగొన్న ఒక ప్రత్యేకమైన ఎరువు వాడకమే భారతదేశపు పంటల అభివృద్ధికి కారణమని ఆ రిపోర్టు సారాంశం!

వెంటనే ఆ ఎరువు ఫార్ములా రహస్యం కనుక్కోవడానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆ ఫార్ములా రహస్యం తెలుసుకుని భారతదేశంలో ఆ ఎరువు వాడకానికి అవరోధాలు కల్పించి, అదే ఎరువుని తమ దేశాల్లో వుపయోగించి లాభాలు పొందా లని వారి దురూహ. ప్రపంచం మొత్తం మీద 'ప్రైవేట్ నెంబర్ వన్'గా పిలవబడే 'మిస్టర్ ఎక్స్' ఆ పనికై ప్రత్యేకంగా నియమించ బడ్డాడు. సరిగ్గా వారం తర్వాత తన కోసం ఏర్పాటు చేయబడ్డ ప్రత్యేక అత్యవసర సమావేశంలో తనవైపు ఆతృతగా చూస్తున్న దేశాధినేతలం దర్నీ కలియజూస్తూ "ఆ ఫార్ములా రహస్యాన్ని కనుక్కున్నాను" గర్వం గా చెప్పేడు మిస్టర్ ఎక్స్.

"హుర్రే!" సంతోషాతిశయంతో హర్షధ్వానాలు మిన్ను ముట్టాయి.

"కానీ ఇంకో విచారకరమైన విష యం ఆ ఎరువును మీరు మీ దేశా ల్లో తయారుచెయ్యలేరు- భారత దేశంలో తయారవకుండా ఆసమా లేదు"

"ఎందుకు?" అంతా ముక్తకం ఠంతో ఆతృతగా అడిగేరు.

"ఎందుకంటే ఆ ఎరువు భారతదేశంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో వుండే ఫైళ్ళ మధ్య వుండే దుమ్ముతో తయారుచేయబడుతోంది గనుక!

— వెంకటరమణ